www.apteachers.in

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్
# మాదిరి ప్రశ్నాపత్రం

సమయం : 2 ½ గం॥

విద్యార్థి పేరు : ......................  విషయం : జీవశాస్త్రం

రోల్ నెంబర్ : ......................  తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

## I. విషయావగాహన

1. మనకు కావలసిన లక్షణములు గల మొక్కలను ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడే శాస్త్ర విజ్ఞానశాఖ ఏది?
2. "అద్భుత ఔషధ సృష్టికి మంత్రగాడు" ఎవరు? అతని పరిశోధనలు ఏవి?
3. CCMB ని విస్తరించండి. అది భారత దేశములో ఏ ప్రాంతములో ఉంది?
4. వైరస్‌లో ప్రత్యుత్పత్తి జరగదు, కాని తనలాంటి జీవులను ఉత్పత్తి చేయగలదు ఎలా?
5. జున్నును ఎలా తయారు చేస్తారు?

## II. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం

6. ఉపయోగకరమైన జీవులపై క్విజ్ నిర్వహించాలి అనుకుంటే రెండు ప్రశ్నలు వ్రాయండి.
7. రాము వాళ్ల అమ్మ చల్లని పాలలో పెరుగును కలపడం చూసాడు. తరువాత ఏమి జరుగుతుందనని రాము అనుకున్నాడో వ్రాయండి.
8. రహీం కుక్క చనిపోయింది. దానిని ఊరిబయట వేసారు. కొన్ని రోజుల తరువాత వెళ్ళి చూడగా ఎముకలు మాత్రమే మిగిలాయి. రహీం ఏమి ఊహించియుంటాడో వ్రాయండి.

## III ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

9. సెప్టెంబర్ వరకు జరిగిన పాఠ్యాంశములో ప్రయోగాలు / క్షేత్ర పరిశీలనలలో ఒక దానిని పరిగణనలో తీసుకొని ఆయా విద్యార్థులు చేసిన కృషిని పరిక్షించి గ్రేడింగ్ ఇవ్వాలి.

www.apteachers.in

www.apteachers.in

## IV సమాచార సేకరణ - ప్రాజెక్టు పనులు

10. సెప్టెంబర్ వరకు జరిగిన పాఠ్యాంశములో ప్రాజెక్టు పని ఒక దానిని విశ్లేషించి గ్రేడింగ్ ఇవ్వాలి.

## V బొమ్మలు గీయడం

11. అమీబా పటము గీచి భాగములను గుర్తించుము.

## VI విజ్ఞానశాస్త్ర విలువలు

12. రమ వాళ్ళ టీచరు కృతిమ ఎరువు కన్న బయో/ సహజ ఎరువుల వాడకం మంచి అని చెప్పింది. అమె అలా ఎందుకు చెప్పందో వ్రాయండి.
13. పాశ్చ్యరైజేషన్ అనే ప్రక్రియ కనుగొనకుంటే ఏఏ ప్రయోజనాలు లభించకుండెడివో తెలపండి.
14. మధు వాళ్ళ ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నవి. మధు దోమలు కుట్టకుండ ఎలాంటి జాగ్రత్తలు తీసుకొవాలి.

## VII జీవవైవిధ్యం - నిజజీవిత అన్వయం

15. "కొన్ని బాక్టీరియాలు సూక్ష్మ జీవినాశకములను ఉత్పత్తి చేస్తాయి" ఈ వాక్యమును ఎలా సమర్థిస్తావు.
16. ఆటలమ్మ ఇతరులకు సోకకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
17. "జంతువుల వర్గీకరణ తెలుసుకోవడం వల్ల చాలా రకముల జంతువులు గురించి తెలుసుకోవచ్చును" దీనిని నీవు ఎలా సమర్థిస్తావు?

www.apteachers.in